ప్రజాశక్తి

శనివారం 22 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జగ్గయ్యపేటలో నిరసన తెలుపుతున్న ప్రజలు

మణిపూర్ ఘటనపై

నిరసన వెల్లువ

నిందితులను కఠినంగా శిక్షించాలని నినదించిన ప్రజానీకం

మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై సామూహిక అత్యాచారం చేయడంతోపాటు వారి కుటుంబ సభ్యులను హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పలుచోట్ల ధర్నాలు నిర్వహించారు. మహిళలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. మహిళా సంఘాల ఐక్యవేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ లెనిన్ సెంటర్; వన్‌టౌన్, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరంలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నాల్లో మణిపూర్ ఘటనలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, గిరిజన మహిళలపై అకృత్యాలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మణిపూర్ ఘటనలు దేశానికే మాయని మచ్చగా మిగిలిపోతాయని అన్నారు. అక్కడ ప్రజలకు రక్షణ, శాంతి భద్రతలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవానీ, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

సివిల్స్, గ్రూప్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎస్సీ ఎస్టీ, ఇతర వర్గాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు ఏపి స్టడీ సర్కిల్‌లో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫీసర్ బి.విజయభారతి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రానికి చెంది డిగ్రీ పూర్తి చేసి రూ.6 లక్షలలోపు ఆదాయ కలిగిన అభ్యర్థులు https:apst-dc.apcfss.in లో ఆగష్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సివిల్స్‌కు, విజయవాడలో గ్రూప్ 1కు, తిరుపతిలో గ్రూప్ 2 కు శిక్షణ ఇస్తామని ఆమె తెలిపారు.

దుడ్డు ప్రభాకర్‌ను తీసుకుతున్న ఛత్తీస్‌ఘడ్ పోలీసులు

వార్త మెయిన్‌లో

దుడ్డు ప్రభాకర్‌ను తీసుకెళ్లిన ఎన్ఐఎ

దేశానికే మాయని మచ్చ..మణిపూర్ ఘటన

నిరసనల్లో ప్రజా సంఘాల నేతలు

వన్‌టౌన్‌లో...

ప్రజాశక్తి - విజయవాడ : మణిపూర్ ఘటనలు దేశానికే మాయని మచ్చగా తయారయిందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. లెనిన్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానుద్దేశించి ఆమె మాట్లాడుతూ అక్కడ ప్రజలకు రక్షణ, శాంతి భద్రతలను కల్పించలేక పోతే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైదొలగడం మంచిదని చెప్పాల్సి వస్తోందని పేర్కొన్నారు.గత మూడు మాసాల నుంచి మణిపూర్‌లో కుకీ, మెయితీ రెండు తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలను నివారించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందడమే గాక, ప్రేక్షక పాత్ర పోషిస్తుందని ఘాటుగా విమర్శించారు.కుకీ గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను మెయితీ తెగకు చెందిన వారు అత్యంత పాశవికంగా, సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేయడమేగాక, వారి కుటుంబ సభ్యులను చంపడం హేయమైన చర్య అని, దీనిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. గిరిజన కుకీ తెగకు చెందిన వారిపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నా, కుకీ మహిళలపై అత్యాచారం జరుగుతున్నా కేంద్రానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని అన్నారు. ఈ ఘటన పట్ల సుప్రీంకోర్టు చాలా తీవ్రంగా స్పందించిందని, రాజ్యాంగ హక్కులను వక్రీకరించడమేనని కేంద్రాన్ని తీవ్రంగా తప్పుపట్టిందని అన్నారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని మాట్లాడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, నగర నాయకులు గాదె ఆది లక్ష్మీ, జి ఝాన్సీ, ఎస్‌ఎఫ్ ఐడబ్ల్యు నగర కార్యదర్శి దుర్గాంబ, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షు రాలు గంగా భవాని, కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి జి నట రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోట కళ్యాణ్, శ్రామిక మహిళ ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ ఎ కమల, పిడిఎస్‌యు నాయకులు రాజేష్, సిపిఎస్ నాయకులు ఎం లక్ష్మీతదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : మణిపూర్‌లో మారణ కాండను ఆపాలని, విద్వేష రాజకీయాలతో దేశ ప్రతిష్టను మంటగలుగుతున్న బిజెపి ప్రభుత్వం, మహిళలకు రక్షణ కల్పించ కుండా రేపిస్టులకు రక్షణ కల్పిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం. ప్రజలకు రక్షణ కల్పించకుండా ఉన్మాదులకు రక్షణ కల్పిస్తున్న మోడీ విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆంజనేయవాడు సెంటర్లో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో మణిపూర్‌లో మారణ కాండపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, కార్యదర్శివర్గ సభ్యులు కే.సూరిబాబు, నగర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఏ.నరసింహారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, ఎస్ రామనాథం, రావెళ్ల శేషు, రాజు, వెంకట్, రాజమణి, నాగరాణి, బి నాగమణి, న్యాయవాది దాసరి నాగేశ్వరరావు, పెద్దపొంగు పాల్గొన్నారు.

నందిగామలో...

తిరువూరులో...

తిరువూరు : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో శుక్రవారం ఆందోళన చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆకుల రవి, పాకాల రామకృష్ణ, డి.శివరామకృష్ణ, కె.రాంబాబు, ఎం.నరసింహా రావు, కె.వి.రత్నం, సత్తార్, టి.కృష్ణ, వై.ఉమా మహేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎం.ఇజ్రాయిల్ ఎం.రాము, బి.రమేష్, ఐద్వా నాయకులు పి.తులసిరాణి, ఎం.నాగమణి, ఆటో కార్మికులతో పాటు మద్దతుగా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఎల్.రావు మద్దతుగా పాల్గొన్నారు.

నందిగామ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు చనుమోలు సైదులు, ఖాసిం, అనీఫ్, నందిగామ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ షేక్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామా శ్రీనివాసరావు, మానవ హక్కుల సంఘం నందిగామ అధ్యక్షులు యరగొర్ల రామారావు, సయ్యద్ ఖాసిం, నవీన్, న్యాయవాదులు కిరణ్, సురేష్, మహిళా మండలి నాయకురాలు సరికొండ వాణి తదితరులు మణిపూర్ సంఘటనను తీవ్రంగా ఖండించారు.

మైలవరం : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కార్యదర్శి సిహెచ్. సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు రావూరి రమేష్ బాబు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి సంధి పాము ఇసాక్, ఆశ వర్కర్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాటి జ్యోతి, మధ్యాహ్న భోజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శేషమ్మ, వరలక్ష్మి, పంచాయతీ మురా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మైలవరంలో...

మెప్మా కార్యాలయంలో ఆడిట్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శుక్రవారం నుండి ఆడిట్ నిర్వహిస్తున్నట్లు చార్టెడ్ అకౌంట్ వీజీ హరీష్ బందం తెలియజేశారు. పట్టణంలో మొత్తం 1156 గ్రూపులకు గాను నేడు 200 గ్రూపులు ఆడిట్ నిర్వహించినట్లు వారు తెలియజేశారు. నేటి నుండి మంగళవారం వరకు ఆడిట్ కొనసాగుతుందని ఆడిట్ సిబ్బంది తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి కంచికచర్ల : భిక్షాటన చేసుకునే వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఆ వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని దొనబండ గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగింది.. సేకరించిన సమాచారం మేరకు భిక్షాటన చేసే కంచికచర్ల పట్టణానికి చెందిన జక్కం మధు (48) దొనబండ శివారు జాతీయ రహదారి ప్రక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని స్థానికులను విచారించారు. గుర్తుతెలియని వాహనం మధును ఢీ కొట్టిందని గ్రహించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని నందిగామ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పిళ్ళా సత్య వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భవానీపురం పరిధిలోని 11 కె.వి.మసీదు ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా కింద తెలియపరచిన ప్రాంతాల్లో 21వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు (2 గంటలు) పాటు భవానీపురం అల్లుడు పేట, బ్యాంకు సెంటర్, సుధాకర్ మెడికల్ షాప్ రోడ్డు, రాజేంద్ర వీధి, నాగార్జున వీధి, మసీదు రోడ్డు, రంగున్ సాహెబ్ వీధి, కరకట్ట, ఆలివ్ హోటల్ వెనుక వైపు, సైన్స్ సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆర్‌డిఒ

నందిగామ మండలం పల్లగిరి పోలింగ్ స్టేషన్ ను పరిశీలిస్తున్న ఆర్డీవో రవీంద్రరావు

ప్రజాశక్తి - నందిగామ : నాణ్యమైన ఓటర్ల జాబితా లిస్టులు తయారు చేయాలని బూత్ లెవల్ ఆఫీసర్లను నందిగామ ఆర్డీఓ రవీంద్ర రావు ఆదేశించారు. శుక్రవారం నందిగామ మండలం రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ ఎస్సీ నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి రవీంద్రరావు నందిగామ మండలం సత్యవరం గ్రామం లోని పోలింగ్ స్టేషన్ నెం.117 , పల్లగిరి పోలింగ్ స్టేషన్ నెం.116 లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహసీల్దార్ నరసింహారావు , ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఇస్మాయిలు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థి నేహా ప్రతిభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 15,16 తేదీల్లో నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.పి.సి.బాబ్జీ తెలిపారు. మొగల్రాజపురంలోని కళాశాల ప్రాంగణంలో శుక్రవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న కొసరాజు నేహా ప్రథమ స్థానం అండర్ - 17 బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నేహాను కళాశాల ఏ. ఓ. శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

శ్రీరాం రాజగోపాల్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం బంగారు కొట్ల సెంటర్ వద్ద గల సెంట్రల్ స్కూల్ (బోర్డు హై స్కూల్) విద్యార్థులతో కేక్ కట్ చేయించి 340 మంది విద్యార్థులకి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు. చిల్లకల్లులోని హైదరాబాదు పాత రోడ్డులో కాలువపాటి డేవిడ్ షాపు సెంటర్ వద్ద చిల్లకల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కేక్ కట్ చేయించి పులిహార, దద్దోజనం, కేక్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట గురువులు, జనార్దన్, టి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జులై 26న విద్యుత్‌కి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక అజిత్ సింగ్ నగర్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కనక లింగేశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.అనిల్ కుమార్, సి.ఐ.టి.యు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు ట్రాన్స్కో కార్మికులు పి.శ్రీకాంత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిలక కనక లింగేశ్వర రావు మాట్లాడుతూ విద్యుత్తు యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ విద్యుత్తు ఉద్యోగులకు ఇవ్వవలసిన పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలి. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. జేఎల్‌ఎం గ్రేడ్ 2. ఎనర్జీ అసిస్టెంట్లను జేఎల్‌ఎంలగా గుర్తించాలి. ఇప్పటికే విధి నిర్వహణలో చనిపోయిన వారికి, శాశ్వత వికలాంగులుగా మారిన వారికి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఎంఎల్‌ఎను కలిసిన ఉద్యోగులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘ జేఏసీ నూతనంగా ఏర్పడంతో ఉద్యోగ సంఘ నాయకులు శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలకు.. ఎస్సీ, ఎస్టీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌లకు సహకరించాలని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్‌ను ఉద్యోగ సంఘ నాయకులు కోరారు. అనంతరం శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్‌ను ఉద్యోగ సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు.

'పోరాటం ఉధృతం చేస్తాం'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వేస్టేషన్‌లో ప్లాట్ ఫారాలు, ట్రాక్లు శుభ్రం చేసే కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును వ్యతిరేకిస్తూ పోరాటాన్ని ఉధతం చేస్తామని రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కార్యదర్శి ఇ.వి.నారాయణ తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల తొలగింపును నిరసిస్తూ, అందరికీ పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇ.వి.నారాయణ మాట్లాడుతూ రక్షక్ కాంట్రాక్టు సంస్థ నిర్దాక్షిణ్యంగా కార్మికుల పొట్టలు కొట్టిందని, కార్మికుల మధ్య చీలికలు తెచ్చి కార్మికులను మోసగిస్తుందని, వెంటనే విధుల్లో ఆపిన కార్మికులను పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ పోరాటాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే బయట నుండి తీసుకొచ్చి కొంతమంది కార్మికులతో పని చేయిస్తున్నారని, పనిలోకి తీసుకొని వారిపైన కాంట్రాక్టర్ బెదిరింపులకు దిగుతున్నారని, పనిభారాన్ని విపరీతంగా పెంచి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చట్టం ప్రకారం జీతం ఇవ్వకుండా ఇతర హక్కులను కూడా అమలు చేయకుండా కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నారని కావున పనిలో ఉన్న కార్మికులు కూడా కాంట్రాక్టర్ మోసాలను గమనించి పోరాటాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు కే. సూరిబాబు మరియు కార్మికులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు ఇ.వి. నారాయణ. సూరిబాబు, కార్మికులు

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవాలయ అభివద్ధి పనులలో భాగంగా నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ పనులను ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ శుక్రవారం పరిశీలించి వివరాలడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయ పనులలో శిఖరం పనులు జరుగుచున్నాయని కార్యనిర్వాహణాధికారికి కార్యనిర్వాహక ఇంజినీర్, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ వారు తెలియజేశారు. ఆలయ అభివద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగాను కాంట్రాక్టర్లు వారికి కొన్ని సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహక ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక స్పందన

సిపిఎస్ రద్దు కోరుతూ వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని డిప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగుల కోసం ప్రత్యేక స్పందన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వివిధ శాఖల ఉద్యోగుల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శివనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగుల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటిని జగనన్నకు చెబుదాం పోర్టల్లో అప్లోడ్ చేస్తామని చెప్పారు. సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జివి ప్రసాద్, కలెక్టరేట్ తహశీల్దార్ టివి సతీష్ పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలని వినతి

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను మాత్రమే కొనసాగించాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ హాలులో జరిగిన ఉద్యోగుల ప్రత్యేక స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పక్షాన పలువురు ఉద్యోగ సంఘ నాయకులు ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ జిపిఎస్ విధానాన్ని ఎవరు అంగీకరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పేపేటి సత్యనారాయణ, తూము వెంకటేశ్వరరావు, శ్యామ్‌నాథ్, పామర్తి శ్రీనివాస్, కృష్ణమూర్తి, రిజ్వాన్ బేగ్, గౌతమ్, రాధా, విజయ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద శాస్త్ర పరిశోధనా సంస్థల్లో సిబ్బంది కొరత : బాలశౌరి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆయుర్వేద శాస్త్ర పరిశోధనా సంస్థలలో సిబ్బంది కొరత, కారణాలు నార్త్-ఈస్ట్ రీజియన్ (ఎన్ఈఆర్)లో రెండు కొత్త పరిశోధనా కేంద్రాలు ఏర్పాటుపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో శుక్రవారం బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి మాట్లాడారు. కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ను సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ పరిశోధన సంస్థ (సిసిఆర్ఎఎస్) వివరాలు కోరారు. కేంద్రమంత్రి సమాధానమిస్తూ సిసిఆర్ఎఎస్ పరిశోధనా సంస్థలు దేశవ్యాప్తంగా విజయవాడ, న్యూఢిల్లీ, భువనేశ్వర్, కోల్కతా, పాటియాలా, ముంబాయి, బెంగుళూరు, గౌహతి, చెన్నై, ఝాన్సీ, లక్నో, జైపూర్, గ్వాలియర్, నాగపూర్, తిరువనంతపురం, పాట్నా, గ్యాంగ్ టక్, ఐటానగర్, జమ్మూ, మండి, అహమ్మదాబాద్, పూణే, హైదరాబాద్, గోవా, అగర్తలా, దిమ్మాపూర్‌లలో ఉన్నాయని తెలిపారు. సిసిఆర్ఎఎస్ లో మొత్తం 1702 మంజూరైన పోస్టులకు ప్రస్తుతం 847 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అయితే ఖాళీ పోస్టుల భర్తీకి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతుందని, అగర్తలాలో ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధనా కేంద్రం 2019 లో సిసిఆర్ఎఎస్ ఏర్పాటు చేసిందని తెలిపారు. దిమాపూర్‌లోని ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన కేంద్రాను ఉమామిలో నుండి మార్చబడిందన్నారు. ఉన్న సిబ్బందిని తిరిగి నియమించడం ప్రాంతీయ పరిశోధన అవసరాలను సులభతరం చేస్తోందని చెప్పారు. నాన్-రిసెర్చ్ కేడర్ ఖాళీ పోస్టులు కాంట్రాక్టు సిబ్బంది నిర్వహిస్తున్నారని, పరిశోధనపై ప్రత్యక్ష ప్రభావం ఉండదని కేంద్రమంత్రి వివరించారు.

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కృష్ణమోహన్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా కృష్ణమోహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి ఆరు నెలల పాటు సెలవులో వెళ్లారు. దీంతో కళాశాలలో అధ్యాపకునిగా ఉన్న కృష్ణమోహన్‌కు ప్రిన్సిపాల్‌గా (ఎఫ్ఎసి) బాధ్యతలను అప్పగిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

రైఫిల్ షూటర్ ఉమామహేష్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: ఉత్తర కొరియాలోని చాంగ్‌వాన్‌లో జరిగిన జూనియర్ వరల్డ్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకం సాధించిన ఉమామహేష్‌కు శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు, వ్యాయామ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు ఉమామహేష్‌ను అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ గతంలో జర్మనీలో జరిగిన జూనియర్ వరల్డ్ కప్‌లో టీమ్ గోల్డ్ మెడల్ సాధించిట్లు తెలిపారు. కెఎల్‌యు క్రీడా విభాగాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ ఉమా మహేష్ కాంస్య పతకం సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి కెఎల్ యూనివర్సిటీ ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైఫిల్ షూటింగ్ కోచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అక్టోబర్‌లో జరిగే ఏషియన్ ఎయిర్ గన్ ఛాంపియన్ షిప్‌కు, వరల్డ్ యూనివర్సిటీ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌కు ఉమామహేష్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేష్‌ను విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.హనుమంతరావు, క్రీడల విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ అభినందించారు.

రోటరీ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు: మూడు దశాబ్దాలకుపైగా ఉయ్యూరు రోటరీక్లబ్ ఉత్తమ సేవా కార్యక్రమాలు చేపట్టి సేవకు మరోపేరుగా నిలుస్తుందని రోటరీ జిల్లా 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు కొనియాడారు. శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల ఆవరణలో శుక్రవారం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పోలియో నిర్మూలనకు విశేషంగా కృషి చేయడంతో పాటు ఇతర సేవా కార్యక్రమాల్లో రోటరీ ఇంటర్నేషనల్ ముందంజలో ఉంటుందన్నారు. శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రమణ్యేశ్వరరావు మహిళా విద్యతో అభివృద్ధి సాధ్యమని, రోటరీ క్లబ్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. రోటరీ సేవాట్రస్ట్ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు, రోటరీ 3020 జిల్లా అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నల్లా సుధారాణి, అన్నేరాణి పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షునిగా వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా నాగసుబ్రమణ్యంతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా రూ.50 వేల చెక్కులు అందజేశారు.

ఎస్‌సి హాస్టల్‌కు టివి బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం: గొల్లనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉన్న ఎస్‌సి హాస్టల్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు జస్టిస్ విజయభూషణ్ కుమార్ ఎల్ఈడి టివిని శుక్రవారం హాస్టల్ వార్డెన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జస్టిస్ మాట్లాడుతూ సామాజిక సేవలో రోటరీ ముందుంటుందని చెప్పారు. పేద పిల్లలు చదువుకునే హాస్టళ్ల లో సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి నర్రా సీతారామారావు, రొటేరియన్లు చింతపల్లి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఒల సంఘాన్ని బలహీనపరిస్తే ఊరుకోం

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అర్జునరావు, సందీప్

ప్రజాశక్తి-గన్నవరం: కృష్ణాజిల్లాలో విఆర్‌ఒల సంఘాన్ని బలహీనపరిచేందుకు కొంతమంది కుట్రలు పన్నుతున్నారని, దీనిని చూస్తూ ఊరుకోబోమని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కస్తూరి అర్జునరావు, కొడాలి సందీప్ హెచ్చరించారు. శుక్రవారం గన్నవరంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మచిలీపట్నంలోని జి-కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 19న కృష్ణాజిల్లా విఆర్‌ఒ సంఘం కమిటీ ఎన్నిక జరిగినట్లుగా కొంతమంది ప్రకటించడాన్ని ఖండించారు. జిల్లాలోని వీఆర్‌ఓలు అందరికీ సమాచారం లేకుండా 25 మండలాల అధ్యక్ష, కార్యదర్శులకు ఆహ్వానం లేకుండా కొంత మంది వాళ్లకు నచ్చిన పది మందిని పోగేసి, ఇదే కొత్త సంఘమని చెప్పడం అప్రజాస్వామికమని అన్నారు. రాష్ట్ర నాయకులు భూపతిరాజు రవీంద్రరాజు ఆదేశాల మేరకు కృష్ణాజిల్లాలో 10.04.2022న పామర్రు హైస్కూల్ వేదికగా కృష్ణాజిల్లాలోని 25 మండలాలకు 19 మండలాల వీఆర్వోలు, మండల అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు మరో 22 మందితో కూడిన జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. రాష్ట్ర నాయకుడు అని చెప్పుకుంటూ ఒక వ్యక్తి విఆర్‌ఒల ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని అధ్యక్ష, కార్యదర్శుల ప్రమేయం లేకుండా కోనా ఆంజనేయకుమార్ రాష్ట్ర విఆర్‌ఒల సంఘానికి ఏవిధంగా అధ్యక్షుడు అవుతారని ప్రశ్నించారు. మచిలీపట్నంలో జరిగినవి అసలు ఎన్నికలే కాదని, ఒక ఫొటోషూట్ మాత్రమేనని విమర్శించారు.

ఏడు కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నందివాడ/గుడివాడ
నందివాడ మండలంలోని పుట్టగుంటలోని బుడమేరు వంతెన వద్ద ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి ఏడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నందివాడ స్టేషన్ ఎస్ఐ పి శిరీష చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నందివాడ స్టేషన్కు వచ్చిన సమాచారం ప్రకారం స్టేషన్ సిబ్బంది, మధ్యవర్తులతో కలిసి పుట్టగుంట బుడమేరు వంతెన నుండి గన్నవరం పోవు రోడ్ లో వెళ్లగా అక్కడ ఐదుగురు యువకులు అయినటువంటి నూజివీడుకి చెందిన పసుపులేటి వెంకటేష్ (వెంకీ), గుడివాడ బాపూజీనగర్ కి చెందిన కురాళ్ల ప్రభు (బుడ్డి), బడుగు వెంకట్, గుడివాడ కర్షక వీధికి చెందిన అల్లం నిఖిల్, గుడివాడ నిమ్మతోటకి చెందిన సమ్మంగి భాను ప్రసాద్ అను వార్లు అక్కడ గంజాయిని కలిగి ఉండి సదరు గంజాయిని పసుపులేటి వెంకట్ దగ్గర కొని దానిని గుడివాడ పరిసర ప్రాంతాలలో విక్రయానికి తీసుకువస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ ఐదుగురు వద్ద ఏడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ రూ.28 వేలు ఉంటుందని చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసి గుడివాడ వన్‌టౌన్ సిఐ గోవిందరాజులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

స్కాలర్‌షిప్‌కు పాలిటెక్నిక్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: అమెరికా ప్రతిష్టాత్మక నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌కు స్థానిక ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ జివివి సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. భారతదేశంలో పేదరికంలో ఉన్న ఉత్తమ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు నార్త్ సౌత్ ఫౌండేషన్ స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందని లయన్ డిస్ట్రిక్ గవర్నర్ వైవిసి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 60 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు, 17 మంది ఇంజనీరింగ్, ముగ్గురు ఫార్మసీ విద్యార్థులకు చెక్కులను పంపిణీ చేశారు. ఇంజనీరింగ్ , ఫార్మసీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.25 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలకు లక్ష రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కామినేని అజిత్ బాబు, లయన్ వెంకటరత్నం, పరంధామయ్య, గుడ్లవల్లేరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్ఎస్‌వి రామాంజనేయులు, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.లక్ష్మణరావు, ఎస్ఆర్‌జిస్ ప్రిన్సిపల్ ప్రసాద్, లయన్స్ క్లబ్ మెంబర్ పి.విజయ్‌బాబు, కంప్యూటర్ విభాగాధిపతి ఎన్ రాజశేఖర్ పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి : రావి

ప్రజాశక్తి-గుడివాడ : నేడు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ప్రజలకు అండగా టిడిపి ఉందని ప్రతి కార్యకర్త ప్రజలకు తెలపాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కోసరాజు బాపయ్యచౌదరి, ఐటీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు ఉప్పలపాటి ప్రవీణ్‌తో కలిసి ఆర్‌టిఎస్ ట్రెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు టిడిపి బలోపేతానికి కృషి చేయాలన్నారు.

జ్ఞానభాస్కర అవార్డుకు విజయభాస్కరరావు ఎంపిక

ప్రజాశక్తి-గుడివాడ : దేశస్థాయిలో అందించే జ్ఞాన భాస్కర అవార్డుకు స్థానిక వీరాంజనేయస్వామి దేవాలయం ప్రధాన వంశపారంపర్య అర్చకులు, గుడివాడ డివిజన్ అర్చక సంఘం అధ్యక్షులు యడవల్లి విజయభాస్కరరావు ఎంపికైనట్లు గుడివాడ డివిజన్ అర్చక సంఘం శుక్రవారం ఒక ప్రకటలో తెలిపింది. దేశంలోని అన్ని శాఖల బ్రాహ్మణ నిష్ణాతులైన 175 మందిని ఎంపిక చేసిన వారికి ఆగష్టు 6వ తేదీన సికింద్రాబాద్‌లోని రుద్రాక్ష వైభవ పీఠంలో జ్ఞానభాస్కర బిరుదుతో సువర్ణ ఘంటా కంకణం అవార్డుతో సత్కరించనున్నట్లు తెలిపారు.

25న విద్యాసంస్థల బంద్ : టిఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి-గుడివాడ: వైసిపి ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఒకటి మినహా అన్నీ ఓకే... చర్చ నామమాత్రమే...

మేయర్ అధ్యక్షతన నూతన స్టాండింగ్ కమిటీ తొలి సమావేశం

స్టాండింగ్ కమిటీ సమావేశం ...

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులతో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ శుక్రవారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో 26 అంశాల్లో ఒక అంశం మినహా మిగిలిన అన్ని అంశాలకు సమావేశం ఓకే చేప్పేసింది. అజెండాలోని 19వ అంశాన్ని వాయిదా వేశారు. నగర పరిధిలోని పలు రహదారుల మరమత్తు పనులు... వాటికయ్యే ఖర్చును విఎంసి సాధారణ నిధుల నుంచి కోట్లాది మంజూరు చేస్తూ నిర్ణయాలు జరిగాయి. విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్టు డివిజన్-2 ఇంజినీరింగ్ విభాగంలో నామినేషన్ పద్ధతిపై ఆమోదం పొందిన 54 పనులకు సంబంధించి రాటిఫికేషన్ కోసం ఉంచిన అంశాన్ని వాయిదా వేశారు. 2021 ఫిబ్రవరి నుంచి ఈ ఏడాది మే 31 లోపులో రూ. ఐదు లక్షల లోపు ఉన్న వర్క్సును నామినేషన్ పద్ధతిపై ఆమోదం పొందిన 54 అత్యవసర పనులకు సంబంధించి రాటిఫికేషన్ కోసం ఉంచిన అంశం వాయిదాకు దారి తీసింది. అయితే ఇదే విధానంలో వర్క్స్ డివిజన్-2 పరిధిలో రూ.ఐదు లక్షల లోపు విలువ కల్గిన ఈ ఏడాదిలోని జూన్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన 60 పనులకు సంబంధించి ర్యాటిఫై చేస్తూ స్థాయి సంఘం నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మధురానగర్ ఆర్‌యుబి తూర్పు వైపు రిటైనింగ్ వాల్ నిర్మాణం వలన యుజిడి ట్రంక్ లైన్ అన్నాజీరావురోడ్డు నుంచి రాగం మస్తాన్ రోడ్డు వరకు వేయడానికి అయ్యే రూ.35.25 లక్షల అంచనా వ్యయాన్ని సాధారణ నిధుల నుంచి మంజూరు చేస్తూ స్థాయి సంఘం నిర్ణయం చేసింది. అలాగే మధురానగర్ రైల్వే సొసైటీ కాలనీ రోడ్డు నెంబర్ 01 ద్వారా వేయాల్సి ఉన్నందున దానికయ్యే రూ. 49.04 లక్షల అంచనా వ్యయాన్ని సాధారణ నిధుల నుంచి మంజూరు చేస్తూ నిర్ణయం చేశారు. సింగ్‌నగర్ 59వ డివిజన్ ఫ్లైఓవర్ సర్వీసు రోడ్డు (రైతు బజార్ రోడ్డు)ను అభివృద్ధి చేయడానికి రూ.48.80 లక్షల అంచనా వ్యయాన్ని సాధారణ నిధుల నుంచి మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది. 30వ డివిజన్ దావుబుచ్చయ్య కాలనీ ఏరియాలో దెబ్బతిన్న రోడ్డును అభివృద్ధి చేయడానికి రూ.49.81 లక్షల అంచనా వ్యయాన్ని సాధారణ నిధుల నుంచి మంజూరుచేస్తూ సమావేశం తీర్మానించింది. రాష్ట్ర సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి పేషీకి మరమ్మతు పనులు జరుగుతున్నందున ఆ పనులు పూర్తి అయ్యేంత వరకు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కార్యకలాపాలకు స్థానిక నగరంలోని బృందావన్ కాలనీలోని చీఫ్ ఇంజినీర్ క్వార్టర్స్‌ను కేటాయిస్తూ స్థాయి సంఘం తీర్మానించింది. ప్రభుత్వం నిర్దేశించిన అద్దె ప్రాతిపదికన చెల్లించే విధంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో కమిటీ నూతన సభ్యులు గుడివాడ నరేంద్ర రాఘవ, మరుపిళ్ల రాజేష్, బంకా శకుంతలాదేవి, తాటిపర్తి కొండారెడ్డి తదితర సభ్యులతో పాటు ఎసిజి ఎం శ్యామల, సెక్రటరీ కె వసంతలక్ష్మీ, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, ఎస్టేట్ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న కార్మికులు,

ఆగి ఉన్న ట్రాలీని ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి కంచికచర్ల: రహదారి పక్కన నిలిపి ఉంచిన ట్రాలీని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి ఢీకొన్న ఘటనలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన స్థానిక గొట్టుముక్కల రోడ్డు ఇందిరా కాలనీ సమీపంలో శుక్రవారం జరిగింది.. సేకరించిన సమాచారం మేరకు చందర్లపాడు గ్రామానికి చెందిన బొందల బాలస్వామి (52) ప్రైవేట్ ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నాడు. తన భార్య నుండి వేరుపడిన బాలస్వామి కంచికచర్లలోని తన సోదరి ఇంటిలో ఉంటున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం గొట్టుముక్కల వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రహదారి ప్రక్కన నిలిపి ఉన్న ట్రాలీని వెనక నుండి బలంగా ఢీకొట్టాడు. ఈ క్రమంలో తీవ్ర గాయాలు పాలైన బాలస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలస్వామి మతదేహాన్ని నందిగామ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పిళ్ళా సత్య వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు.

అర్హులందరినీ ఓటరుగా నమోదుచేయాలి

ప్రజాశక్తి - మైలవరం: 18 సంవత్సరాలు పైబడిన వారందరినీ ఓటరుగా నమోదు చేయించాలని తహశీల్దార్ శ్రీనివాస్ సూచించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలోని సచివాలయంలో బిఎల్వోలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ఇంటి నెంబర్‌తో 10 లేదా అంతకుమించి ఓటర్లు ఉన్న కేసులు,100 సంవత్సరాల పైబడిన వారి వివరాలను సేకరించాలన్నారు. ఆధార్ నమోదు అవ్వని వారిని గుర్తించి అందుకు గల కారణాలు గమనించి ఆయా కారణాల రీత్యా వారిచే ఫారం 7 పెట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారామరెడ్డి, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

25న విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి -మైలవరం : వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 25వ తేదీన జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయకుమార్ పిలుపునిచ్చారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను అర్హులైన వారికి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కందుల నాని, తమ్ముంద్రు విజయ్ గోపాల్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ విద్యాలయంలో రెయినీ డే

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలో గల ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయంలో శుక్రవారం రైనీ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ చెరుకూరు కష్ణారావు తెలిపారు. జీవి అకాడమీ ఆధ్వర్యంలో 1,2,3 తరగతులకు చెందిన చిన్నారులు వర్షాలు, దాదాపు గంటసేపు గొడుగులు బూని కోలాహాలంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపికి ఓటమి భయం : పోతిన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జాతీయ రాజకీయాలకు సంబంధించి రాబోయే ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ సమావేశంలో పవన్ కళ్యాణ్‌కి ఇచ్చిన ప్రాధాన్యత చూసి వైఎస్ఆర్సిపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలన్ని పవన్ కళ్యాణ్ చుట్టూనే తిరుగుతున్నాయన్నారు. ఢిల్లీ నుంచి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ సమావేశం విజయవంతంగా ముగించుకొని ఆంధ్రప్రదేశ్ వచ్చిన తదుపరి వాలంటరీ వ్యవస్థపై ఆరోపణలు చేశారని కేసు నమోదు చేయడం ప్రజల దష్టిని పక్కదారి మళ్ళించడానికేనని, అసలు అందులో విషయమే లేదన్నారు.

ఓటర్ సర్వే

ప్రజాశక్తి - గంపలగూడెం: శుక్రవారం మండల కేంద్రమైన గంపలగూడెంలో ఓటర్ సర్వే ప్రారంభమైంది. బూత్ లెవెల్ అధికారి కొల్లి నాగేశ్వరరావు ఇంటింటా తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఓటరు యొక్క స్థితిని నమోదు చేసుకున్నారు. 46వ బూతు కన్వీనర్ కొల్లా నాగరాజు గుప్తా పాల్గొన్నారు.

ఆర్‌కె కళాశాలలో అధ్యాపకులకు శిక్షణ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఐదు రోజులుగా ఐసిటి అకాడమీ వారితో కలిసి ఏఐ మరియు టెక్నాలజీలలో ఫ్యాకల్టీని నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో మైక్రోసాఫ్ట్ ఎజ్యూర్ ఏఐ పై జూలై 17 నుంచి 21 వరకు ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఇతర కళాశాల అధ్యాపకులు కూడా సుమారు 30 మంది పాల్గొని వారి యొక్క నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం మొదటి రోజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకష్ణయ్య అండ్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.వి.జి.ఎస్.రాజేంద్రప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐ నైపుణ్యత కలిగిన మిస్టర్ రాఘవేంద్ర స్వామి మిగిలిన అధ్యాపక బందానికి మార్గ నిర్దేశం చేసి వాళ వర్క్‌షాప్‌లో ఫ్యాక్టరీ వారి నైపుణ్యాన్ని ఏ విధంగా పెంచుకోవాలో, విద్యార్థులకు ఎలా బోధించాలి ఏఐని ఏ విధంగా నేర్చుకోవాలి దాని యొక్క ఉపయోగాలు దాని ప్రయోజనాల్ని భవిష్యత్తులో ఏ విధంగా ఉపయోగ పడతాయో తెలియజేశారు. కె.రామకష్ణయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరా నికి ఇది మొదటిది మాత్రమే ఇటువంటి ఎన్నో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కానీ సెమినార్లు గాని విద్యార్థులకు ఉపయోగపడే టెక్నికల్ ఫేస్ట్ గానీ నిర్వహించడంలో కళాశాల యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని వారు మా వెనుక ఉండి నడిపిస్తున్నందుకు కతజ్ఞతలు తెలియజేశారు.

దుడ్డు ప్రభాకర్ అరెస్ట్‌కు ఖండన

ప్రజాశక్తి - విజయవాడ : ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, సంబంధం లేని కేసులో కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్‌ను ఎన్ఐఎ (నేషనల్ ఇన్విస్టిగేషన్ ఎజెన్సీ) వారు అత్యంత రహస్యంగా, అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని పలు సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. విరసం అధ్యక్షులు అరసవెల్లి కృష్ణ, సిపిఐ (ఎంఎల్) పోలారీ, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎ రవిచంద్ర శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...దుడ్డు ప్రభాకర్ అరెస్ట్‌ను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ అరెస్ట్ పౌరహక్కులపై, ప్రజాసంఘాలపై దాడి చేయడమేనని, నాయకుల గొంతు నొక్కడమేనని అన్నారు. తక్షణం దుడ్డు ప్రభాకర్‌ను కోర్టులో హాజరుపరచాలని, భేషరుతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

రూ. 30లకే టమోటాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలో టమోటాలను తక్కువ ధర కేజీ రూ. 30లకే అందిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ సంద ర్భంగా 15వ రోజు 51 వ డివిజన్ శ్రీనివాస్ మహల్ దగ్గర స్థానిక ప్రజలకు టమోటాల పంపిణీ కేజీ రూ.30 కి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాంద్రే గుల రవీంద్ర చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు.

నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె. వి లలితా నగర్ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈనెల 22వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు భవానీపురం పరిధిలోని లలితా నగర్, నూరి మసీద్ రోడ్డు, రైతు బజారు రోడ్డు, రేపాకు వారి వీధి , టెలిఫోన్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తల్లిదండ్రులు లేని బాలిక సౌమ్య నాయనమ్మ దగ్గర ఉంటూ ఏడో తరగతి చదువుతోంది. నాయనమ్మ విజయవాడ కేదారేశ్వరపేటలో పాచిపనులు చేసుకుని జీవనం సాగిస్తోంది. అయితే మనవరాలి చదువు నిమిత్తం స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితుల్లో సహాయం కోసం దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరపున గ్రూప్ సభ్యులు సిఐడి హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, సింగ్‌నగర్ కానిస్టేబుల్ చందు సౌమ్య ఇంటికి వెళ్ళి రూ.10 వేలు ఆర్థిక సహాయంగా పాపు స్కూల్ ఫీజు, బుక్స్ కొరకు అందజేయగా సౌమ్య నాయనమ్మ కృతజ్ఞతల తెలిపింది.

ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కొత్త కంచల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న షేక్ రిజ్వీ (49) కిడ్నీలు వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. షేక్ రిజ్వికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉపాధ్యాయుడు రిజ్వీ కొంతకాలంగా కిడ్నీలు వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రెండు కిడ్నీలు ఫెయిల్ అయి కామెర్లు తీవ్రం కావడంతో శుక్రవారం ఉదయం మతి చెందారు. చందాపురం గ్రామంలో రిజ్వీ స్వగహంలో మతి చెందారు. మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు సందర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నందిగామ కళాశాల 95, 98 పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు న్యాయవాది అద్దంకి మణిబాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

2వ రోజూ దీక్ష

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు చేస్తున రిలే నిరాహార దీక్ష శుక్రవారం రెండవ రోజు తిరువూరులో కొనసాగింది. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ముందు కార్మికులు చేస్తున్న దీక్షా శిబి రాన్ని జనసేన పార్టీ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఉయ్యూరు జయప్రకాష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న హెల్త్ అలవెన్సు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాడ్ చేశారు. కాంట్రాక్టు పద్దతిలో తీసుకున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుపులేటి రవీంద్ర, లింగమనేని సుధాకర్, వెంకటేశ్వరరావు, మనోజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ తప్పిన విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకరపర్తి భావనారాయణ కళాశాలలో 2023 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు తప్పిన విద్యార్థులకు ఉచిత శిక్షణను అందించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు శుక్రవారం తెలిపారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చి వారిని పరీక్షలకు హాజరయ్యేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణను పూర్తిగా ఉచితంగా అందిస్తామని, ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని తెలిపారు. తరగతులను 24వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి ప్రారంభమవు తాయని వివరించారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెం 8919316615కు సంప్రదించాలని కోరారు.

మాట్లాడుతున్న సిఐ సుబ్రహ్మణ్యం

ఆటో ఓనర్లు, డ్రైవర్లతో సిఐ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆటో వాలాలు తమ ఆటోలో ప్రయాణీకుల పట్ల గౌరవ భావంతో మెలుగుతూ, వారిని తమ గమ్యస్థానాలకు చేర్చేవిధంగా వ్యవహరించాలని టూటౌన్ సిఐ ఏ. సుబ్రహ్మణ్యం కోరారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఉత్తర్వుల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. సుబ్రహ్మణ్యం రైల్వేస్టేషన్ వెస్ట్ బుకింగ్ వద్ద ఉన్న హాజీ ఫంక్షన్ హాల్లో టూ టౌన్ పోలిస్టేషన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్స్ మరియు ఆటో ఓనర్స్‌తో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

బస్సు రద్దుతో తిప్పలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు-మధిర రూట్‌లో బస్సుల ఆకస్మిక రద్దుతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం ఐదు గంటలకు వెళ్ళే మొదటి బస్ హైర్ బస్ సర్వీసుగా నడుస్తున్నది. రెండవ ట్రిప్‌లో 8.15 గంటలకు బయలుదేరే ఈ బస్సులో తిరువూరు, గంపలగూడెం, మధిర ప్రాంతాలకు ప్రతి రోజూ ఉపాధ్యాయులు, ప్రభుత్వో ద్యోగులు, విద్యార్థులతో పాటు మధిర రైల్వే స్టేషన్‌కు వెళుతుంటారు. ప్రతి రోజూ తిరువూరు నుండి ప్రయాణ్నికులతో రద్దీగా ఉండే ఈబస్ సర్వీసును తిరిగి నడపాలని ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైసిపి పాలనలోనే చేనేత కార్మికులకు గౌరవం

గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-గూడూరు: శ్రీశైల మల్లికార్జునస్వామికి సమర్పించేందుకు తలపాగా వస్త్రాన్ని పెడనలో రూపొందిస్తారని, అంతటి పవిత్రమైన నైపుణ్యం గల చేనేత కార్మికులను గుర్తించి గౌరవించేది జగన్ ప్రభుత్వమేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలో సుమ కన్వెన్షన్ హాలులో వైయస్సార్ రైతన్న నేస్తం జిల్లా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో నేతన్నలకు ఏడాదికి మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికి 24 వేల రూపాయలు అందజేస్తానని హామీ ప్రజలకు ఇచ్చారని తెలిపారు.గత ఏడాది ఆగస్టు 25వ తేదీన వైయస్సార్ నేతమైన నేస్తం డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ కాబడ్డాయని, సంవత్సరం తిరగక ముందే 11 నెలల వ్యవధిలో 24 వేల రూపాయలు నేతన్నల ఎకౌంట్లో క్రెడిట్ కాబడి, ఇప్పటివరకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం జరిగిందని అన్నారు. మగ్గం ఆధునీకరణ, నూలు కొనుగోలుకు తోడ్పాటును అందించేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందన్నారు. ఐదో విడతగా కృష్ణాజిల్లాలో 4386 మంది కార్మికులను లబ్దిదారులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి నాగ కుసుమ రాణి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మ, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన ఏఎంసి చైర్పర్సన్ చారుమతి రామానాయుడు, కత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్నకుమారి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, గూడూరు మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వర్ధం మహాలక్ష్మయ్యనాయుడు, కృష్ణాజిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, తహశీల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న మంత్రి జోగి రమేష్

7న రైతుల ధర్నా

ప్రజాశక్తి-మొవ్వ: ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలో ప్రతి రైతు రూ.2.45 లక్షల రుణభారంతో ఉన్నారని, దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో ఎపి మూడో స్థానంలో ఉందని, ఈ దశలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న రైతుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. కూచిపూడి పెదపూడి సెంటర్లోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు బోరుకాటి నరసింహారాజు, చందోలు నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి కన్వీనర్ కోసూరు వెంకట అప్పారావు, పామర్రు నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి: బాపట్ల జిల్లాలో విద్యార్థి అమర్నాథ్‌గౌడ్ మృతికి కారణమైన నిందితులను అరెస్ట్ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. నెల రోజులు కావస్తున్నా నిందితులను అరెస్ట్ చేయకపోవడంతో టిడిపి బీసీ ఫెడరేషన్ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి ఆదేశాల ప్రకారం మండలంలోని వెంట్రప్రగడలో పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి దానబోయిన వెంకటనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, దేవర శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, ఎన్.సుభద్ర, నత్త వాణి, డి.లెనిన్‌బాబు, న్యాయవాది గొర్రెపర్తి రవికుమార్ పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ అధ్యక్షునిగా వాసుదేవరావు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చల్లపల్లి మండల శాఖ నూతన అధ్యక్షునిగా భోగాది వాసుదేవరావు ఎన్నికయ్యారు. శుక్రవారం చల్లపల్లిలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. నూతన పాలకవర్గ అధ్యక్షులుగా వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శిగా పాగోలు దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు వి.సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

సమగ్ర ఓటరు సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-మొవ్వ: గ్రామాల్లో బిఎల్ఒలు ఇంటింటికి వచ్చి ఓటర్లకు సంబంధించిన వివరాలు సేకరణకు రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, మొవ్వ తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ కోరారు. శుక్రవారం కార్యాలయంలో వివిధ రాజకీయ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సమగ్ర ఓటర్ సర్వేలో గుర్తింపు కార్డులు, జాబితా సవరణ, స్పష్టత లేని ఫోటోలను తొలగించి మంచి ఫోటోలు ఏర్పాటు చేసి నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి పంపించడం లాంటి కార్యక్రమాలను వచ్చే నెల 21వ తారీకు వరకు జరుగుతుందన్నారు. ఇంటింటికి బూత్ అధికారులు వచ్చి సర్వే నిర్వహిస్తారని చెప్పారు. తప్పొప్పులు సరిచేతలు లాంటి విషయాలలో ఏమైనా అనుమానం ఉన్న ఆయా పార్టీ నేతలు పరిశీలించి అభ్యంతరాలు, సూచనలు తెలుపవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు చెరుకు శ్రీనివాసరావు, చందోలు నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, బిజెపి మండల అధ్యక్షుడు డాక్టర్ కె.నరసరాజు, టిడిపి మండల కార్యదర్శి వీరంకి తులసీదాసు, కృష్ణాజిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు తాతినేని పూర్ణచంద్రరావు, బీఎస్పీ నాయకుడు దగాని సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...

ఉయ్యూరులో...

కొనసాగిన విఆర్ఎల ధర్నాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా విఆర్ఎలు చేపట్టిన ధర్నాలు రెండో రోజూ కొనసాగాయి. స్థానిక స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం తహశీల్దార్ కార్యాలయ అధికారిణి షకీలా బేగంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బివి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జక్కుల ఎసేబు, వైస్ ప్రెసిడెంట్ వి.చార్లెస్, ట్రెజరర్ షేక్ అజీజ్, సభ్యులు పి.కిరణ్ కుమార్, ఎస్.నాగరాజు, డి.సుబ్బారావు, పి.గాంధీ, కె.అన్నపూర్ణ, అబ్దుల్ జలీల్, పి.నాగేంద్రరావు, పి.వెంకటేశ్వరరావు, వై.ఏసోబు, బి.శ్రీను, బి.లక్ష్మయ్య, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** బంటుమిల్లి ఎమ్మార్వోకి విఆర్ఎలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజీ శ్రీనివాసరావు, వీఆర్ఏలు కోటయ్య, వెంకటేశ్వరరావు, కుమార్, జయరాజు, సుబ్బారావు, పైడియ్య, సునీత, భీమరాజు, లవ్వయ్య, భాస్కర్‌రావు, శివకుమారి, సావిత్రి, సుబ్బులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి మద్దతు తెలిపారు.

అప్పికట్లలో ఎంఎల్ఏ పర్యటన

ప్రజాశక్తి-పెదపారుపూడి: ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల రూపంలో ప్రజలకు మేలు చేయడమే లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని చినపారుపూడి సచివాలయ పరిధిలో అప్పికట్ల గ్రామ సర్పంచ్ వెల్లంకి సరళ దేవి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం అందించిన పథకాల వివరాల కరపత్రాలను లబ్ధిదారులకు అందిస్తూ వివరించారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకం అందని వ్యక్తులను గుర్తించి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, గొళ్ల సోమేశ్వరరావు, జాజుల చిన్నారి, జువ్వనపూడి సర్పంచ్ నీలపాల చేరిను, మల్లిపూరి హరీష, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహశీల్దార్ వి.నాగభూషణం, గృహ నిర్మాణ శాఖ ఏఈ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.



కేసు నుండి విముక్తులైన సిపిఎం నేతలు, వాదించిన న్యాయవాదులు

సిపిఎం నేతలపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావుతోపాటు పలువురు నేతలు, కార్యకర్తలపై పెట్టిన కేసును శుక్రవారం కోర్టు కొట్టివేసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు ప్రచారం సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో అనుమతికి మించిన వాహనాలు పెట్టారని, ట్రాఫిక్‌ను స్తంభింప చేశారని ఆరోపిస్తూ అజిత్ సింగ్‌నగర్ పోలీసులు 365/2019 కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుండి ఈ కేసు విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరుగుతోంది. తగిన సాక్ష్యాధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈకేసులో సిహెచ్.బాబూరావుతోపాటు కె.దుర్గారావు, టి.శ్రీనివాస్, అఖిల్, ప్రకాష్, కేశవలను నిందితులుగా చేర్చారు. సిపిఎం నేతలు, కార్యకర్తల తరపున ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్, న్యాయవాదులు ఎస్.రమేష్, ఎం.ప్రేమలత తదితరులు వాదించారు. న్యాయ సహాయం అందించిన న్యాయవాదుల బందానికి సిపిఎం నేతలు కతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న మస్తాన్‌రావు

ట్యూషన్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : చదువు ఎవరి సొత్తుకాదని, కష్టపడి చదివితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరవచ్చు అనివిశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి మస్తాన్‌రావు అన్నారు. ఎ.బి.జె.కాలనీ మారనాత మందిరం విశ్వ మానవ సంక్షేమసంఘం, అమరావతి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన ట్యూషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవం ప్రధానకార్యదర్శి ఆర్. కొండలరావు, మహిళా సంఘం నాయకురాలు ఎం.రత్నమాల, అమరావతి బాలోత్సవం ట్యూషన్స్ బాధ్యులు పి ఐజాక్ న్యూటన్, ట్యూషన్ టీచర్ అన్నపూర్ణ, ట్యూషన్ బాధ్యులు ఎం.రత్నకమల్ పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పారిశుధ్య పనులను పరిశీలించారు. నగరంలోని సర్కిల్-3 పరిధిలో గల 5వ డివిజన్ క్రీస్తురాజుపురం అమ్మ కళ్యాణ మండపం సమీపంలో చెత్త సేకరణ సిబ్బందితో మాట్లాడారు. ఈసందర్భంగా కొన్నిచోట్ల చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించి, మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

ఓటర్లను సమగ్రంగా పరిశీలించండి : కలెక్టర్ డిల్లీరావు.

ప్రజాశక్తి - విజయవాడ : పారదర్శక ఓటర్ జాబితా తయారీకి బూత్ లెవెల్ అధికారుల (బిఎల్‌వో) సమగ్ర డోర్ టు డోర్ వెరిఫికేషన్ కీలకమని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని భవానిపురం ఏకలవ్య నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పోలింగ్ కేంద్రం పరిధిలో శుక్రవారం ఆటో స్టాండ్ సెంటర్ డోర్ నెం 76-16-276లో బిఎల్‌వో యాప్ ద్వారా బిఎల్‌వోలు రాధ, సాయి సౌజన్య నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలనను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ఆటో, మోటార్ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. ఆటో, మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద జరిగే మహాధర్నాలో ఆటో, మోటార్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ రైల్వే స్టేషన్ మెయిన్ గేట్ వద్ద శుక్రవారం ఆటో కార్మికుల విస్తత సమావేశం జరిగింది. ఈసందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్ట సవరణ బిల్లును ఆమోదించటంతో మన రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 21 పేరుతో వేలాది రూపాయల జరిమానాలు, కఠినమైన శిక్షలు విధిస్తోందని విమర్శించారు. ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం ద్వారా బాధితులకు నష్టపరిహారం అందడంలేదని, దీంతో బాధిత కుటుంబాలు దిక్కులేని స్థితిలోకి వెళుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వాహన మిత్ర పథకం ఆటో కార్మికులందరికీ వర్తింప చేయాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, విజయవాడ నగరంలో 'ఈ' చలానాలు రద్దు చేయాలని, రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్ ప్రాంతాల్లో ఉన్న ప్రీపెయిడ్ బూత్‌లలో ఆటో కిరాయి రేట్లు పెంచాలని, నగరంలోని ఇతర ప్రాంతాల నుండి బస్టాండ్ కిరాయికి దింపే ఆటోలపై "ఈ" చలానాలు రాయటం ఆపాలని, బస్టాండ్‌లో నుండి రహదారికి అవకాశం ఇవ్వాలని, సిఎన్‌జి గ్యాస్ ధరలు తగ్గించాలని తదితర డిమాండ్ల పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర నాయకులు ఎస్.కె.దుర్గావలి, డి.కోటయ్య, ఎం.ప్రభుదాసు, ఏ.వి రెడ్డి, రమేష్, రఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

కూలి రేట్లు పెంచాలని ముఠా కార్మికుల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : నిత్యావసర ధరల పెంపుదలకు అనుగుణంగా ముఠా కార్మికుల కూలి రేట్లు పెంచాలని ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. రెండేళ్లకొకసారి పెంచే కూలి రేట్లు ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుండి పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. యాజమాన్యాలకు ముఠా కార్మికులు నోటీసులు అందించినా చర్చలకు పిలవకపోవటాన్ని నిరసిస్తూ శుక్రవారం అరండల్‌పేట లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి.సుధాకర్, ముఠా కార్మిక సంఘం నేతలు ఎం సీతారాములు , ఐవి నారాయణ మాట్లాడుతూ గత రెండేళ్ల కాలంలో ప్రభుత్వ విధానాల వలన కార్మికుల కుటుంబాలపై భారాలు పెరిగాయన్నారు. నిత్యావసర సరుకులు, వంట గ్యాస్, విద్యుత్, విద్యా వైద్యం తదితరాలకు అయ్యే ఖర్చులు పెరిగాయన్నారు. ఆస్తి పన్ను, చెత్త పన్ను, మంచినీటి ఛార్జీలు, ఇంటి అద్దెలు పెరిగి భారంగా మారాయని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ముఠా కార్మికులకు అందడం లేదన్నారు. ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయనందున కార్మిక సంక్షేమ కార్యక్రమాలు అమలు కావటం లేదన్నారు. ఇన్నికష్టాల మధ్య కూలి రేట్లు న్యాయంగా పెంచాలని కోరుతున్నామని చెప్పారు. సాంప్రదాయాలను అనుసరించి సామరస్యంగా కూలి రేట్ల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శన రామాలయం వీధి, నక్కల రోడ్, ఏలూరు రోడ్ మీదుగా లెనిన్ సెంటర్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఠా సంఘం నాయకులు నర్సింహులు, ముఠా మేస్త్రీలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 39/2015

బిట్వీన్ :
కఠంనేని రామమోహన ప్రసాద్,
తండ్రి : రాజేంద్రరావు, హైదరాబాద్ ... వాది
అండ్
కఠంనేని వెంకటరమణ ప్రసాద్,
తండ్రి : రాజేంద్రరావు ....3వ ప్రతివాది
హౌస్ నెం. 74-12/6-8, B.D.D. రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 501, రోడ్డు నెం.5, కాశీరోడ్డు, ఎలక్ట్రిసిటీ కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా D.3

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులపై పై కోర్టులో కాంట్రాక్టునుబట్టి వాది దావా దాఖలు చేయగా సదరు దావాలో 3వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం ది. 24-7-2023న వాయిదా అయివున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట 3వ ప్రతివాది హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా : 24-7-2023
వల్లభనేని రామారావు,ఎం.కాం., ఎల్ఎల్‌బి., దామెర్ల శివ నాగరాజు, వాది తరపు అడ్వకేట్స్, అవనిగడ్డ.



నేతన్న నేస్తం నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్‌ఎ వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

నేతన్నల జీవితాల్లో వెలుగులు

కలెక్టర్ డిల్లీరావు, మాజీ మంత్రి వెలంపల్లి

నేతన్న నేస్తం కింద 134 మందికి రూ.32.16 లక్షల జమ

ప్రజాశక్తి -విజయవాడ : చేనేత కుటుంబాల జీవనాన్ని మెరుగుపర్చుకొనే స్థాయికి నేతన్నలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, మగ్గానికి మహర్దశ తీసుకువచ్చి దేశంలో ఎక్కడా లేనివిధంగా నేతన్నల జీవితాలలో వెలుగులు నింపుతున్నామని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ నేతన్న నేస్తం పథకం లబ్ధిదారుల ఖాతాలో ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నేరుగా జమ చేశారు. నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెలంపల్లి, కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు యం.శివరామకృష్ణ, అడపా శేషగిరి, డా. పి.గౌతమ్‌రెడ్డి, టి. శ్రీకాంత్, దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు బి. మాధవి కృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కనకరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఐదు విడతలలో 567 మందికి కోటి 36 లక్షల 08 వేల రూపాయల లబ్ది చేకూర్చామన్నారు. 2019-20లో 54 మందికి 12 లక్షల 96 వేల రూపాయలు, 2020-21లో 143 మందికి 34 లక్షల 32 వేల రూపాయలు, 2021-22లో 113 మందికి 27 లక్షల 12 వేల రూపాయలు, 2022-23లో 123 మందికి 29 లక్షల 52 వేల రూపాయలు, ఈ ఏడాది 2023-24లో 134 మందికి 32 లక్షల 16 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేశామని కలెక్టర్ చెప్పారు. అనంతరం 134 మంది లబ్దిదారులకు 32 లక్షల 16 వేల రూపాయలు ఆర్థిక సహాయపు చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.రాజశేఖర్, ఏడివో జయకృష్ణ పాల్గొన్నారు.

10వ తరగతి సర్టిఫికెట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, కొణతమాత్మకూరు గ్రామ వాస్తవ్యులు మచ్చ నరేష్ తండ్రి శరత్ బాబుకు చెందిన 10వ తరగతి సర్టిఫికెట్ పోయినది. సర్టిఫికెట్ నెంబర్ 026 9019. బోర్డింగ్ రోల్ నెంబర్ 039 2776. 2023 జులై 6వ తేదీన జిరాక్స్ నిమిత్తం బైక్ పై నందిగామ గాంధీ సెంటర్ కి వస్తుండగా పదవ తరగతి సర్టిఫికెట్ పోయినది . సదరు సర్టిఫికెట్ దొరికిన వారు **91773 61109** సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, భీమవరం
M.V.O.P. No. 8/2023

Between:
గుల్ల పరశురాముడు -పిటీషనర్
అండ్
ప్రత్తిపాటి సురేష్ అండ్ 2 అదర్స్ -రెస్పాండెంట్స్

To:
R-1: ప్రత్తిపాటి సురేష్, S/o. వెంకటేశ్వరరావు, డో.నెం. 16-152, ఇస్లాం నగర్, చల్లపల్లి, చల్లపల్లి మండలం, కృష్ణా జిల్లా.
Driver of Bolero Van bearing No: AP 39 TD 5095.
R-2: యలవర్తి సురేష్, S/o. నాగేశ్వరరావు, డో.నెం. 9-152, ఇస్లాం నగర్, చల్లపల్లి, చల్లపల్లి మండలం, కృష్ణా జిల్లా.
Owner of Bolero Van bearing No: AP 39 TD 5095.

మీరు పై నెంబరు MVOP లో 1వ మరియు 2వ ప్రతివాదులు అయి వున్నారు. మీకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం **ఆగస్టు 4వ తేదీ 2023న ఉదయం గం॥ 10.30 నిమిషములకు** భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు మీరు ప్రత్యక్షంగా గాని లేదా మీ తరపు ప్లీడరు ద్వారా హాజరు కావలెను. లేని యెడల దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.
అడపాల ప్రసన్నకుమార్
పిటిషనర్ తరపు న్యాయవాది
భీమవరం, సెల్: 9010166788
9618166788

నా క్షయింటు శ్రీమతి నడకుదిటి సుభాషిణి, భర్త : రామారాజు, నివాసం : డోర్ నెం. 41-30/4-11, కృష్ణలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. యీ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని, పెద్ద బలరామకృష్ణయ్య గారి కుమారుడు పెద్ద సుధీర్‌రాజా తన తల్లిగారు అయిన పెద్ద భవాని గారి వదలన ది. 2-1-2018న సెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా పొంది, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు దస్తావేజు నెం. 59/2018 గా సంక్రమించింది.
పెద్ద భవానిగారు, తమ అత్త గారు అయిన పెద్ద సంపూర్ణమ్మ గారు 30-7-1982వ తేదీన గొర్రెపాటి మాధవరావుగారి వలన క్రయమును పొంది శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 8394/1982గా రిజిష్టరు కాబడి యధేచ్ఛగా అనుభవిస్తూ, ది.06-06-2013వ తేదీన ఒక అన్ రిజిష్టర్ వీలునామా రాయించి, సదరు వీలునామాను ఏ విధమైన మార్పులు, చేర్పులు చేయకుండా ది. 15-6-2013వ తేదీన పరమపదించినారు.

ఎ-షెడ్యూలు
యన్‌టిఆర్ జిల్లా, (లోగడ కృష్ణాజిల్లా) పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మొగల్రాజపురం, యన్.టి.యస్.నెం. 461, బ్లాక్ నెం. 20, రెవిన్యూ వార్డు నెం.10, డోర్ నెం. 39-8-41 ర్లు దాఖలా చ.గ. 464.44లు స్థిరాస్తి నివేశన స్థలమునకు హద్దులు :
తూర్పు: పోతురాజు రామారావు, దక్షిణం : కనమేదల చక్కయ్య,పడమర:పొట్లూరి వీరభద్రరావు ఉత్తరం: రోడ్డు
యీ నాలుగు హద్దుల మధ్య గల చ.గ. 464.44లు లేక చ.మీ. 388.31 ర్లు స్థిరాస్తి స్థలములో జాయింటు అవిభాజ్యపు హక్కు చ.గ. 92.888లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ మరియు.

బి-షెడ్యూల్
పై ఎ-షెడ్యూల్ దాఖలా మొత్తం స్థలములో ప్లాను ప్రకారం ఆర్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ వారిచే సాధించి అను అపార్ట్‌మెంట్ నందలి థర్డ్‌ఫ్లోర్‌లోని, ఫ్లాట్ నెం. 401 రుకు హద్దులు :-
తూర్పు : మెట్లు మరియు కారిడార్
దక్షిణం : ఓపెన్ టు స్కై పడమర : ఓపెన్ టు స్కై
ఉత్తరం : ఓపెన్ టు స్కై
ఆస్తిపై ఎవరికైన ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినముల లోపు ఈ దిగువ మా సంతకందారుని అడ్రస్‌కి తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలుగాని మా క్షయింట్ లేదా రుణదాతని గాని ఏ విధంగా సిద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయుచున్నాము.
కె.దేవి ప్రియాంక, న్యాయవాది, డోర్‌నెం. 19-140, ముక్కపాటి టవర్స్ ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. ఫోన్ : 79816 74873

31న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మధ్యాహ్న భోజన పథకంలో సమస్యలు పరిష్కరించాలని, పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచకపోగా కోతలు విధిస్తోందన్నారు. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా 90.10 శాతం ఉంటే మోడీ ప్రభుత్వం 60.40 శాతానికి తగ్గించిందన్నారు. రోజుకు ఆరు ఏడు గంటలు శ్రమించి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు రవి

పనిచేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం పేరుతో వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారు. దీనిపై యూనియన్ పోరాడి మూడు వేల వేతనం సాధించిందని, అవి కూడా నెలల తరబడి బకాయిలు ఉంటున్నాయన్నారు. మిడ్ డే మిల్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.మురళి మాట్లాడుతూ పనిలో అగ్ని ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్న ఎలాంటి వైద్యం భీమా సౌకర్యం లేదన్నారు. అనేక స్కూల్లో ప్రాథమిక చికిత్స కూడా లేదని ఆయన వాపోయారు. పథకం అమలుకు పాఠశాలల్లో వంట షెడ్లు వంట పాత్రలు మంచినీరు గ్యాస్ తదితర వంటి మౌలిక సదుపాయాలు కల్పనలో శ్రద్ధ లేదన్నారు. రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పేరుతో ఇస్తున్న మెను ఛార్జీలను సంబంధం లేకుండా రోజుకు ఐటమ్‌తో ప్రభుత్వం మెనూ తయారు చేసి వర్కర్లపై భారాన్ని మోపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బాలిక తల్లికి ఐద్వా నేతల పరామర్శ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: స్థానిక 8వ డివిజన్లో గాయపడిన మైనర్ బాలిక తల్లిని మచిలీపట్నం ఐద్వా నాయకులు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా మచిలీపట్నం నగర కార్యదర్శి కొడాలి సుజాత మాట్లాడుతూ అరుణోదయ కాలనీలో నివాసం ఉంటున్న ముస్లిం మైనార్టీ మైనర్ బాలికను వేధిస్తున్న అదే కాలనీకి చెందిన యువకుడిపై ఈ నెల 17వ తేదీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, 19వ తేదీ వరకు పోలీసులు తాత్సారం చేయటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా యువకుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. జులై 19న ఎఫ్ఐఆర్ అయితే మరుసటి రోజు 20వ తేదీ అదే యువకుడి తల్లి శివకుమారి, సోదరి భవాని, చిన్ని, మరో పది మంది కలిసి వికలాంగురాలైన రబియా బేగం, అర్షతునిసాలపై దాడి చేయడం జరిగిందన్నారు. దాడిలో అర్షతునిసా తల పగిలిందని మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు పరస లక్ష్మి, సిహెచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ వైసిపి మహిళా కన్వీనరుగా ఉన్న శివకుమారి మహిళల హక్కులు కాపాడాల్సిందిపోయి దాడులకు పాల్పడటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యురాలు బూర భవానీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పని చేసిన డి.లక్ష్మీకుమారి, బి.రమ్యశ్రీ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు సుధీర్, వహాబ్, నాగమణి, రము దేవి, ఉదయలక్ష్మి, ఉమాదేవి, మెహది తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు : డిఇఒ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని పలు పాఠశాలలు, సచివాలయాన్ని డీఈవో తెహెరా సుల్తానా శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. స్థానిక జెడ్పీహైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సచివాలయం-1ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పలు తరగతులకు సంబంధించి బోధిస్తున్న పాఠాలు, విద్యా విధానం గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ చదవడం, రాయడం రాని విద్యార్థులకు నేర్పించాలన్నారు. వారానికి ఒకసారి డిక్టేషన్ పెట్టాలని, వెనుకబడిన వారికి ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం సంపాదించేలా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారని డీఈవో తెహెరా సుల్తానా చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో అతావుల్లా, ఎంఈవోలు ఎన్.శివశంకరరావు, అన్నపరెడ్డి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-గుడివాడ: మున్సిపల్ కార్యాలయ పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 2019 ఎలక్షన్ ముందు పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి మన ప్రభుత్వం అధికారం లోకి రాగానే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తాను అని చెప్పి ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు అయిన ఇప్పటి వరకు పర్మినెంట్ చేయలేదన్నారు. ఈ నెల 27న మున్సిపల్ ఆఫీస్ ముట్టడి, ఆగస్టు 7న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 15 తరువాత నిరవధిక సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధనాల సత్యనారాయణ, మునగాల శ్రీనివాసరావు, ముత్యాల ఏడుకొండలు, ధనాల సోమేశ్వరరావు, గజ్జల నారాయణ, వడ్డాది రమణ బాబు, వడ్డాది బాలాజీ పాల్గొన్నారు.

వైసిపిని ఇంటికి పంపుదాం : కాగిత

ప్రజాశక్తి-పెడన: ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైందని పెడన నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెడన మండలంలోని ఎస్‌పల్లి గ్రామంలో శుక్రవారం భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని దిరిసవల్లి మూలమరిగుంట ఎస్‌పల్లి గ్రామాల్లో ఈ యాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు దారం ఏడుకొండలు, మున్సిపల్ మాజీ చైర్మన్ హన్సు, మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు, టిడిపి మండల అధ్యక్షుడు సెలపాటి వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కట్టా సతీష్, బంటుమిల్లి మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపిపి

ప్రజాశక్తి-గుడివాడ: ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గుడివాడ మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దె పుష్ప రాణి ఆదేశించారు. గుడివాడ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించి మండలం స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవలసిన చర్యల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గోళ్ల రామకృష్ణ, తహసీల్దార్ కే.ఆంజనేయులు ఎంపీడీవో కుమారి అనగాని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సస్పెన్షన్లపై అధికారులు పునరాలోచించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: మోపిదేవి మండలం,నాగాయి తిప్ప ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ ఉపాధ్యాయుడి మధ్య నెలకొన్న వివాదం కారణంగా సస్పెన్షన్ కాబడిన మండల విద్యాశాఖ అధికారి కొడాలి రాజ్ కుమార్,ఉపాధ్యాయుడు ఉమామహేశ్వరరావులపై విధించిన సస్పెన్షన్ లను తొలగించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరారు. నాగాయితిప్ప పాఠశాలలో జరిగిన వివాదంలో సస్పెన్షన్ కాబడిన మోపిదేవి మండల విద్యాశాఖాధికారి కె.రాజ్ కుమార్ నుశుక్రవారం ఆయన నివాసంలో నవ్యాంధ్ర ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కైతేపల్లి దాస్ తో కలసి సురేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎంఇఓ పాఠశాల సందర్శన సమయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాల వలన నెలకొన్న వాదోపవాదాలు అధికారుల దృష్టి కి వచ్చిన వెంటనే ఎంఈఓ,టీచర్ ను మెమో ద్వారా వివరణ అడిగి ఉంటే బాగుండేదని నేతలు అభిప్రాయపడ్డారు. గతంలో ఎంఈఓ రాజకుమార్, టీచర్ ఉమామహేశ్వరరావు లు వారి సర్వీస్ లో ఇంత వరకు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని తెలిపారు.. పదవీ విరమణకు అతి దగ్గరగా ఉన్న ఎంఈఓ,టీచర్ ల అనుభవాన్ని,సేవలను పరిగణలోకి తీసుకొని వీరిపై విధించిన సస్పెన్షన్లపై అధికారులు పునరాలోచన చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దర్బార్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్
పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కరించేందుకు ప్రత్యేక దర్బార్ కార్యక్రమమును శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ పి జాషువా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతో నెలనెలా మూడో శుక్రవారం నిర్వహించే ప్రత్యేక దర్బార్ కార్యక్రమంలో భాగంగా వివిధ పోలీస్ స్టేషనులలో పనిచేసే సిబ్బంది నుండి వినతి పత్రాలను ఎస్పీ నేరుగా స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 4 సబ్ డివిజన్లలో పనిచేసే ఆర్మ్ రిజర్వ్, హోంగార్డ్స్ విభాగంలోని 37 మంది సిబ్బందికి సంబంధించిన వినతులకు ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.శ్రీహరిబాబు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్విడి ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో మైనింగ్ సంబంధిత కార్యకలాపాల ద్వారా ప్రభావితమైన ప్రజలు, ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులను ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టి) నిధుల వినియోగంపై భూగర్భ గనుల శాఖ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో డీఎంఎఫ్ టి నిధుల వినియోగం, అజెండాపై వారు చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్‌టి నిధులతో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో రూ.19.11 కోట్ల అంచనాలతో 161 రకాలైన వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో 31 పనులు పూర్తయ్యాయని, అందుకు రూ.1.32 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అత్యధికంగా రూ.9.41 కోట్ల అంచనాతో 108 రకాల పనులను చేపట్టినప్పటికీ కేవలం రూ.90 లక్షల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యాయని అన్నారు. పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసి మొదలుకాని పనుల స్థానంలో కొత్త పనులను చేపట్టాలన్నారు. మిగిలిన నియోజకవర్గాలలో సైతం ఆయా స్థానిక శాసనసభ్యులతో చర్చించి ప్రాధాన్యత పనులను గుర్తించాలని అందుబాటులో ఉన్న డీఎంఎఫ్ టి నిధులను వినియోగించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ కొండారెడ్డి, జడ్పీ సీఈవో జ్యోతిబసు, పరిశ్రమల జీఎం ఆర్ వెంకట్రావు, డీఆర్డీఏ పిడి ప్రసాద్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి పద్మావతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

ధృవపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని ఆముదారలంకలో శుక్రవారం జగనన్న సంరక్ష కార్యక్రమం నిర్వహించారు. 640 మంది లబ్ధిదారులకు సర్పంచ్ నడకుదుటి మహాలక్ష్మి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ చినరాట్నాలు, డిప్యూటీ తాసిల్దార్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి ఆకుల సాంబశివరావు, ఎంఎల్ఓ లంకే శ్రీనివాసరావు, వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని వల్లూరుపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచి కొనకాల రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఈడుపుగంటి రాజమణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనురాధ, నడకుదురు రాజేంద్ర, ఎంపీడీఓ స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి, కార్యదర్శి ఓగిరాల తిరుమల వెంకటరత్నం పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యాలతో అలరించిన కళాకారులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కూచిపూడి కళా ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గల వేదికపై సి.హెచ్. దీపన్విత గ్రూఫ్ విజయవాడకు చెందిన నృత్య కళాకారుల నేతృత్వంలో కూచిపూడి ప్రదర్శ నలు జరిగాయి. భజమానస విఘ్నేశ్వర మనేశం, శ్రీ విఘ్నరాజం భజే, నమశ్శివా యతే, మూషిక వాహన,, ఒక పరి కొకపరి, నీరద సమనేల కృష్ణ, అన్నపూర్ణే విశాలాక్షి, నగుమోము, కులుకక నడవరో వంటి కూచిపూడి భక్తిగీతాలను సి.హెచ్. దీపాన్విత మరియు బృందం, ఎం.సాత్విక, డి. హాసిని, వి. ఉజ్వల సాయి, ఎ.జి. సింధూజ, ఎస్, అనిత, పి. జ్ఞాన దీపిక, ఎస్. నందితలు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించారు.

40 రోజుల పసికందుకు అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని నోరి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో 40 రోజుల పసికందుకు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నోరి సూర్యనారాయణ, డక్టార్ గురువయప్పచ, డాక్టర్ వెంకట కృష్ణ తెలిపారు. గాంధీనగర్‌లోని నోరి హాస్పటల్స్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 40 రోజుల పసికందు కామెర్లతో బాధపడుతుందని తల్లిదండ్రులు రాజేష్ - అలేఖ్య తమ హాస్పటల్స్‌కు మెరుగైన వైద్యం కోసం తీసుకువచ్చారన్నారు. డాక్టర్లు పరీక్షలు నిర్వహించి పిత్తాశ యం పగిలిందని, దీనికిగాను కోలిసిస్టెక్టమి అనే ఆపరేషన్ విజయ వంతంగా నిర్వహించి నట్లు తెలిపారు. ప్రస్తుతం పాప పూర్తి ఆరోగ్యవంతంగా ఉందని డిశ్చార్జి చేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ వెంకటకృష్ణ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.